క్లుప్తంగా

పాఠశాలకు సామగ్రి అందజేత



సిరికొండ: తాళ్లరామడుగు గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రానికి వివిధ రకాల సామగ్రిని రామాలయ ట్రస్ట్ చైర్మన్ బచ్చు పురుషోత్తం గుప్తా ఆదివారం అందజేశారు. బీరువా, కుర్చీలు, టేబుళ్లు, ఫ్యాన్లు రామాలయ ట్రస్ట్ ద్వారా పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్ నాయక్, ఎంపీటీసీ గోవర్ధన్, ఆర్యవైశ్య జిల్లా మహిళ కన్వీనర్ సవిత, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వివేకానంద నగర్ కాలనీ 47వ తర్ప పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నందాల శంకర్ ఎన్నికయ్యారు. నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, శంకర్‌కు నగరంలో నియామక పత్రం అందజేశారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దీకొండ యాదగిరి, పుల్గం హన్మాండ్లు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కోశాధికారి సిలివేరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఎస్పీ బాలు జయంతి



నిజామాబాద్ సిటీ: ప్రముఖ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం 77వ జయంతి వేడుకలు నగరంలోని గాయత్రి నగర్లో స్వర సౌరభం కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాలు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాయని, గాయకులు అయాచితం నాగరాజ శర్మ, శేఖర్ వేముల, సముద్రాల రాములు, టిక్కులు విజయలక్ష్మీలు బాలు పాడిన పలు చిత్రాల పాటలను ఆలపించారు. అష్టావధాని డాక్టర్ గణపతి అశోక్ వర్మ, చందన్ రావులు బాల సుబ్రహ్మణ్యం కళ రంగానికి చేసిన సేవలను కొనియాడారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి



డిచ్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తారని ఉపాధ్యాయురాలు ఫాతిమా మేరీ పేర్కొన్నారు. ఆదివారం డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండాలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు, బడి ఈడు పిల్లలను పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.

రామేశ్వర్‌పూర్ తండాలో బడిబాట



మోపాల్(నిజామాబాద్‌రూరల్): రామేశ్వర్‌పూర్ తండాలో ఆదివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, వసతుల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు మాలోత్ రవీందర్, ఉపాధ్యాయులు భారతి పాల్గొన్నారు.

ఆర్‌ఎస్పీని కలిసిన బీఎస్పీ నాయకులు



నిజామాబాద్‌నాగారం: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందల్‌వాయి టోల్‌గేట్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షన నిలబడి పోరాటాలు చేయాలని కోరారు.

గురుకులాలు ఘనం.. దారులు అధ్వానం

- సంక్షేమ పాఠశాలలకు సరైన దారి లేక ఇబ్బందులు
- పొలాలు దాటి రైలు పట్టాల మీదుగా వెళ్తున్న ఉపాధ్యాయులు
- రోడ్డుతో పాటు ప్రహరీ నిర్మించాలంటున్న తల్లిదండ్రులు



గుంతలుగా ఉన్న తిర్మన్‌పల్లి నుంచి గురుకులాలకు వెళ్లే మట్టి రోడ్డు

ఇందల్వాయి: తిర్మన్‌పల్లి గ్రామ శివారులో ఒకే చోట నూతనంగా రూ.2 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, రూ.4 కోట్లతో నిర్మించిన గిరిజన గురుకుల బాలికల సంక్షేమ కళాశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక రాకపోకలు సాగించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తిర్మన్‌పల్లి–రాంపూర్ రోడ్డు నుంచి కేవలం అర కిలోమీటరు దూరంలో ఉన్న ఈ గురుకులాలకు వెళ్లేందుకు గుంతలతో కూడిన మట్టి రోడ్డు ఉంది. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి కనీసం నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడం కూడా కష్టతరంగా మారిందని ఉపాధ్యాయులు, వర్కర్లు అంటున్నారు.

అటవీ మార్గం, రైలు పట్టాల మీదుగా రాకపోకలు

గురుకుల పాఠశాల, కళాశాలకు చేరుకునేందుకు సాధారణంగా ఇందల్వాయి బస్టాండ్‌లో దిగిన తర్వాత ఎలాంటి రవాణా సౌకర్యాలు లేవు. బస్టాండ్ నుంచి 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న గురుకులాలకు చేరుకోవాలంటే సొంత వాహనం అయినా ఉండాలి లేదా ఎవరి సహాయమైనా తీసుకోవాలి. ఈ రెండు కుదరని ఉపాధ్యాయులు ప్రమాదమని తెలిసినా 44వ నంబరు జాతీయ రహదారి నుంచి తక్కువ దూరమని మిషన్ భగీరథ పంప్‌హౌస్ వద్ద జాతీయ రహదారిపైనే బస్సులు దిగి పంట పొలాల మీదుగా అటవీ ప్రాంతం గుండా రైలు పట్టాలు దాటుకుంటూ నిత్యం కాలి నడకన ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు.

అప్‌గ్రేడ్ చేసే యోచనలో ప్రభుత్వం

ప్రస్తుతం ఇందల్వాయి కేజీబీవీలో 6 నుంచి పదవ తరగతి వరకు 200 మంది విద్యార్థులున్నారు. 9 మంది టీచింగ్, 11 మంది నాన్ టీచింగ్ సిబ్బందితో నడుస్తోంది. గురుకుల కళాశాల 540 మంది విద్యార్థులు, సుమారు 30 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో ఉంది. కేజీ టూ పీజీ ఉచిత విద్య హామీలో భాగంగా ఈ రెండింటిని ముందు ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసే అవకాశాలు ఉన్నందున రాకపోకలు సాగించే విధంగా రోడ్డు వేయాలని టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

టీచర్లు భయపడుతున్నారు

కేజీబీవీకి సరైన రోడ్డుమార్గం లేకపోవడంతో మహిళా టీచర్లు భయపడుతున్నారు. బస్టాండ్‌కి వెళదామంటే వాహన సౌకర్యం లేదు. విద్యార్థులు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా సరైన రోడ్డు మార్గంతో పాటు ప్రహరీ పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించాం.

– వర్ష, ప్రత్యేక అధికారి, కేజీబీవీ, ఇందల్వాయి

పరిష్కరిస్తే సంతోషిస్తాం

గురుకుల కళాశాలతో పాటు కేజీబీవీకి ఉన్న రోడ్డు, ప్రహరీ సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరిస్తే సంతోషిస్తాం. వర్షాకాలంలో కళాశాలలకు చేరుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్నందున విష పురుగుల బెడద ఉండకుండా ప్రహరీ నిర్మిస్తే బాగుంటుంది.

– శ్రీలత, ప్రిన్సిపాల్, గిరిజన గురుకుల కళాశాల



ఇందల్వాయి కేజీబీవీ



గిరిజన గురుకుల బాలికల సంక్షేమ కళాశాల



హైవేపై దిగి పొలాల మీదుగా వెళ్తున్న టీచర్లు

అభివృద్ధి చేస్తున్నా మరో అవకాశం ఇవ్వండి

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలతో గులాబీ సైన్యం ఫుల్‌జోష్‌లో ఉందని... నగరం అంతా అభివృద్ధి చేస్తున్నానని మరో అవకాశం ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. ఆదివారం నగరంలో 10, 11 డివిజన్‌లకు సంబంధించి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించాలన్నారు. 2014కు ముందు ఏ ఒక్క నాయకుడు నగరాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. నిజాంసాగర్ కెనాల్ బబాన్ సాబ్ పహాడ్ వద్ద కొత్త వంతెన నిర్మిస్తున్నట్లు తెలిపారు. సారంగాపూర్ నుంచి ధర్మపురి హిల్స్, వెంగల్ రావు కాలనీ, పెయింటర్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ మీదుగా బబాన్‌సాబ్ పహాడీ వరకు రోడ్డు నిర్మించామన్నారు. నాగారంలో బస్తీ దవాఖాన ఏర్పాటు, రూ.140 కోట్లలతో 7 గురుకుల పాఠశాలలు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ కోమల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: అర్బన్ క్యాంపు కార్యాలయంలో 35 మంది బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరు పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉందన్నారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిగాల

నాయకుల ముందస్తు అరెస్టులు



మోపాల్: పోలీసుల అదుపులో నేతలు



సిరికొండలో.. కాంగ్రెస్ నాయకులు

మోపాల్/సిరికొండ/ఖలీల్‌వాడి/తెయూ/సిరికొండ:తెలంగాణ సీఎం కేసీఆర్ నిర్మల్ జిల్లా పర్యటన సందర్భంగా రోడ్డు మార్గంలో నిజామాబాద్ జిల్లా మీదుగా వెళ్తుండటంతో బీజేపీ, కాంగ్రెస్, వామపక్ష నాయకులతో పాటు విద్యార్థి సంఘాల నేతలను ముందుస్తుగా అరెస్ట్ చేశారు. స్థానికంగా ఉన్న పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పేదల సమస్యలను పరిష్కారం చేయాలని గానీ, ఇలా అరెస్టులు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఆయన ఖండించారు.



డిచ్‌పల్లిలో.. తెయూ ఏబీవీపీ నాయకులు



నగరంలో .. సీపీఎం కార్యదర్శి రమేష్‌బాబు

రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం

- కాంగ్రెస్ కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి



మాట్లాడుతున్న ముప్ప గంగారెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని, బీఆర్‌ఎస్‌ను గద్దె దింపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కాంగ్రెస్ కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి విమర్శించారు. ఆదివారం ముదక్‌పల్లిలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు 2 నెలలైనా ధాన్యం డబ్బులు రాక ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు దశాబ్ది ఉత్సవాలు, రైతు దినోత్సవాలకు రూ.105 కోట్లు కేటాయించి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులు నెలల తరబడి కల్లాల వద్దే పడుకుంటున్నారని, ఇంకా ధాన్యం సేకరణ పూర్తి కాలేదన్నారు. వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ఇంకా పరిహారం అందలేదన్నారు. మంచిప్ప రిజర్వాయర్ పనులు 90శాతం పూర్తయ్యాయని స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రకటించారని, ఎక్కడ పూర్తయ్యాయో చూపించాలని ఆయన సవాల్ విసిరారు. దీనిపై చర్చించేందుకు ఎక్కడైనా సిద్ధమన్నారు.

ధన్‌పాల్‌కు పరామర్శ



సుభాష్‌నగర్: నగరంలోని మార్వాడిగల్లీలోని తన నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పి.నరహరి ఆదివారం పరామర్శించారు. సూర్యనారాయణ ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం నరహరి మాట్లాడుతూ ధన్‌పాల్ సూర్యనారాయణ తనకు వ్యక్తిగతంగా మంచి మిత్రుడని పేర్కొన్నారు. ధన్‌పాల్ మణిమాల, ధన్‌పాల్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులను వెంటనే చెల్లించాలి



ఖలీల్‌వాడి: రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా ఇప్పటి వరకు ధాన్యం డబ్బులు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు ఇబ్బందులు పడ్డాల్సి వస్తోందన్నారు. నాయకులు విఠల్ గౌడ్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఇందూరు తిరుమలలో ఏరువాక పౌర్ణమి వేడుకలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల వేంకటేశ్వర స్వామి క్షేత్రంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదట స్వామి వారిని పల్లకిలో ఆలయ పంట భూముల్లోకి తీసుకొచ్చి స్వామి వారికి పూజాధికాలు చేశారు. అనంతరం ఎద్దులు, నాగలి, ఇతర పనిముట్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య గంగోత్రి రామానుజ దాసు స్వామి వారు మాట్లాడుతూ సేద్యానికి ఆధ్యాత్మికత కూడా తోడైతే ఆ పంటలన్నీ ప్రసాదాలుగా మారుతాయని తెలిపారు. ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి, ప్రముఖ సినీనటులు, న్యాయవాది సీవీఎల్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గంగమ్మ జాతర

ధర్పల్లి: మండల కేంద్రంతో పాటు సీతాయిపేట్, హొన్నాజీపేట్ గ్రామాల్లో గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ, గంగా మాతల విగ్రహాలను పల్లకిలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా జరుపుకుంటామని



గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

మల్లారంలో గంగామాత గుడి వార్షికోత్సవం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ మండలం మల్లారంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగామాత ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సభ్యులందరూ బోనాలతో ఊరేగించారు. ముఖ్యఅతిథిగా ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ హాజరై మాట్లాడారు. గంగపుత్రులకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతోపాటు సబ్సిడీపై పరికరాలను సరఫరా చేస్తుందని తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ విజయోత్సవ సభ

డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో విద్యుత్ విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజవర్గ స్థాయిలో నిర్వహించనున్న ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరవుతారని డిచ్‌పల్లి డీఈ ఉత్తమ్ జాడే ఆదివారం తెలిపారు.

కాంగ్రెస్‌ను విమర్శించడం సరికాదు

బోధన్‌టౌన్(బోధన్): కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్ అన్నారు. ఆదివారం బోధన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి ఏం చేసిందని అనడం సరికాదని, గడిచిన 9 ఏళ్లలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు మంచి రోజులు వస్తాయని వ్యాఖ్యానించారు. మైనార్టీ నేత బడు, కలీం, ఇనాయత్ అలీ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,050	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	57,211		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	28	క్యాప్సికం	60	80
బెండకాయ	25	40	గాజరుగడ్డ	35	50
జీరకాయ	40	60	పచ్చిమిర్చి	45	70
దొండకాయ	15	30	దోసకాయ	15	30
జిర్లినుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	35	50
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 నేను స్టూడెంట్ సర్ 01.30,07.30; పరేషాన్- 4.30; బిచ్చగాడు -2 10.30

స్క్రీన్-2 అహింస -10.30; మేమ్ ఫేమస్ 01.30; స్పైడర్ మాన్ -అక్రాస్-4.30; పరేషాన్ -7.30 10.30

స్క్రీన్-3 మేమ్ ఫేమస్ -10.30, 4.30,7.30, 10.40 - అహింస -01.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 స్పైడర్ మాన్ ఎక్రాస్(తెలుగు)-10.00; స్పైడర్‌మాన్ ఎక్రాస్(ఇంగ్లీష్)-1.05,7.20, 10.25; మేమ్ ఫేమస్ -4.10

స్క్రీన్-2 జర హట్‌కే జర బాచకే(హిందీ-)-10.15ఫాస్ట్ ఎక్స్ -3డీ (ఇంగ్లీష్) 01.10; పరేషాన్ - 4.10; 2018 -07.05- మేమ్ ఫేమస్ 10.15

స్క్రీన్-3 మేమ్ ఫేమస్ -10.25; 2018-1.35; చక్రవ్యూహం -8.00; అహింస -9.50 10.30

స్క్రీన్-4 పరేషాన్ -10.45; జర హట్‌కే జర బాచకే(హిందీ) -1.40; నేను స్టూడెంట్ సర్ -4.35 10.20

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	అహింస
లలితామహల్	నేను స్టూడెంట్ సర్
విజయ్	2018(తెలుగు)

సత్య సాయి రథయాత్ర



ధర్పల్లి: సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రథయాత్ర ఆదివారం రేకులపల్లి, దుబ్బాక, ధర్పల్లి గ్రామాల మీదుగా వాడి గ్రామానికి చేరుకుంది. భక్తులు రథయాత్రకు మంగళహారలతో ఘనంగా స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో భజనలు, కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. మోర్తాడ్ మండలం దొంకల్ గ్రామంలో ప్రారంభమైన యాత్ర 25 గ్రామాల మీదుగా కొనసాగి నిజామాబాద్‌లో ముగుస్తుందని సమితి సభ్యులు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



ఆర్యవైశ్య ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆర్మూర్: పట్టణంలో ఆర్య వైశ్య సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఫంక్షన్ హాలు నిర్మించడానికి 15 వందల గజాల స్థలం కేటాయిస్తున్నట్లు పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రకటించారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సామాజిక వర్గం ప్రతినిధులు ఆదివారం జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాల గురించి చర్చించారు. ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జీవన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి వారికి 1500 గజాల స్థలం, నిర్మాణానికి రూ. 25 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

కౌన్సిలర్లకు పరామర్శ

అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ కౌన్సిల ర్ గంగామోహన్ చక్రు, సుంకరి రంగన్నలను ఎమ్మె ల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆరో గ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయ న త్వరగా కోలుకోవాలని జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.

కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన

ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ప్రతి ఆ దివారం నిర్వహిస్తున్న స్వచ్ఛకాలనీ– సమైక్య కాల నీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పాల్గొని కాలనీలో రోడ్లను శుభ్రపరిచారు. కాలనీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.